PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 110 | 01 శనివారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



రేపు మోదీ చేతుల మీదుగా
భోగాపురం ఎయిర్ పోర్ట్

# ప్రారంభోత్సవం

(ప్రజా సీమ)

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఏపీలో సుమారు రూ.17,900 కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం ప్రధాని షెడ్యూల్ లో కీలకంగా నిలవనుంది. మోదీ పర్యటనకు సంబంధించిన అధికారిక ప్రకటనను ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) విడుదల చేసింది. ఈ పర్యటన ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక ప్రగతికి గణనీయమైన ఊపునిస్తుందని భావిస్తున్నారు.అధికారిక షెడ్యూల్ ప్రకారం, ఆగస్టు 1న ఉదయం 10:45 గంటలకు ప్రధాని మోదీ ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి నేరుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ ఆయనకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతం పలుకుతారు. ఉదయం 10:58 గంటలకు ప్రధాని టెర్మినల్ భవనాన్ని ప్రారంభించి, అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులతో కలిసి విమానాశ్రయంలోని సౌకర్యాలను పరిశీలిస్తారు.

పీఎంఓ అధికారిక ప్రకటన విడుదల
ఆగస్టు 1న ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని
విశాఖలో సెమీకండక్టర్ ప్లాంట్‌తో పాటు పలు విద్యుత్, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన

## తెలంగాణలో ఫ్యామిటీ సర్టిఫికెట్
### జారీని ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,జూలై31(ప్రజా సీమ)



తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమాచారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునేందుకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించి అవసరమైన సందర్భాల్లో ఈ ధ్రువపత్రాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఫ్యామిలీ సర్టిఫికెట్ అన్ని చోట్ల చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, వివిధ అధికారిక అవసరాలు, కుటుంబ వివరాలను సమర్పించాల్సిన సందర్భాల్లో ఈ ధ్రువపత్రం కీలకంగా మారనుందని తెలిపారు. ఇప్పటివరకు కుటుంబ వివరాల ధ్రువీకరణ కోసం ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, ప్రజలకు సులభంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## మహిళా ఎస్ఐపై వైకాపా తీరు ఆక్షేపణీయం
- వైకాపా గుండాలపై చర్యలు తప్పవన్న లోకేశ్

అమరావతి,జూలై31(ప్రజా సీమ):

చట్టాన్ని అతిక్రమించి మహిళా అధికారిపై దాష్టీకానికి ఒడిగట్టిన వైకాపా గూండాలపై కఠిన చర్యలు తప్పవని మంత్రి నతే సహించఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత తల్లిని, చెల్లిని గెంటేసినోత్తారు. విధుల్లో ఉన్న మహిళా అధికారిపై దురుసుగా ప్రవర్తించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని తేల్చి చెప్పారు.

## నిబద్దత కలిగిన ఉద్యమ నాయకుడు పెద్ది
- పెద్ది మృతికి కెటిఆర్ తీవ్ర సంతాపం

హైదరాబాద్,జూలై31(ప్రజా సీమ)

తెలంగాణ ఉద్యమ సహచరుడు, నర్సం పేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుద ర్శన్ రెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కి ంగ్ ప్రె సిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు.

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,జూలై31(ప్రజా సీమ)

:కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.

## సూపర్ ఎల్ నినో సమయంలో ప్రతి నీటి బొట్టు విలువైనదే: పవన్ కల్యాణ్
పవన్ తో సమావేశమైన నిమ్మల రామానాయుడు
రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై చర్చించిన నేతలు
నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించాలన్న పవన్



రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో ప్రభావం వల్ల నెలకొన్న సాగునీటి కొరతపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టు ఎంతో అమూల్యమైనదని, కాలువల్లో పూడిక తీత, గట్ల లీకేజీల నివారణ వంటి తక్షణ చర్యల ద్వారా నీటి వృథాను అరికట్టాలని పిలుపునిచ్చారు.డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై ఇరువురూ విస్తృతంగా చర్చించారు. నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రత్యామ్నాయ సాగు మార్గాలపై దృష్టి సారించాలని పవన్ సూచించారు. రైతుల ఆందోళనను తగ్గించేందుకు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు.

## హైడ్రా నుంచి రంగనాథ్‌ను వెంటనే బదిలీ చేయండి: హైకోర్టు తాజా ఉత్తర్వులు
లోతుకుంట భూముల వివాదంలో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని ఆగ్రహం
వివాదాస్పద స్థలంలోకి సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని స్పష్టం
వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని వ్యాఖ్య



హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించినందుకు గాను, ఆయన్ను తక్షణమే ఆ పదవి నుంచి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. తాజాగా, రంగనాథ్ స్థానంలో మరొక అధికారిని నియమించాలని నేడు ఉత్తర్వులు జారీ చేసింది.లోతుకుంట భూముల వ్యవహారంలో హైడ్రాకు, శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ కేసులో గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రంగనాథ్ స్పష్టంగా ఉల్లంఘించారని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. వివాదాస్పద స్థలంలోకి యంత్రాలు, సిబ్బందితో ప్రవేశించడం పూర్తిగా చట్టవిరుద్ధమని తేల్చిచెప్పింది. ఇదే కేసులో రంగనాథ్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని గతంలోనే హైకోర్టు అభిప్రాయపడిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. టాటా మోహన్ రావు కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును ఉటంకిస్తూ, దేశంలో చట్టబద్ధమైన పాలన మాత్రమే కొనసాగాలని స్పష్టం చేసింది. వ్యక్తుల ఆధిపత్యం పెరగడం ప్రజాస్వామ్యానికి 'మరణశాసనం' వంటిదని హైకోర్టు ఘాటుగా హెచ్చరించింది.

## అమెరికా మార్కెట్ చరిత్రలో
# మైక్రోసాఫ్ట్ రికార్డు
- 450 బిలియన్ డాలర్లు పెరిగిన మార్కెట్ విలువ

న్యూయార్క్,జులై31(ప్రజా సీమ)



అమెరికా మార్కెట్ చరిత్రలోనే మునుపెన్నడూ లేని ఒక అద్భుతమైన రికార్డు నమోదైంది. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఏకంగా ఒక్క రోజులోనే తన మార్కెట్ విలువకు దాదాపు 450 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.39 లక్షల కోట్లు పెంచుకుని సరికొత్త చరిత్ర సృష్టించింది. వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ చరిత్రలో ఏ ఒక్క నమోదిత కంపెనీ కూడా ఒక్క రోజు ఈ స్థాయిలో మార్కెట్ విలువను పెంచుకో లేదు. ఈ సంచలన ర్యాలీతో మైక్రోసాఫ్ట్.. ప్రముఖ ఏఐ చిప్‌మేకర్ 'ఎన్విడియా' ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యంత విలువైన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మళ్లీ తన స్థానాన్ని కైవసం చేసుకుంది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి తర్వాత మైక్రోసాఫ్ట్ షేర్లు ఒక్కసారిగా 9 శాతం పెరిగాయి.

...మిగతా 2 లో...

## విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు
- లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ కసరత్తు

న్యూయార్క్,జులై31(ప్రజా సీమ)



అంతర్జాతీయ విద్యార్థుల నుంచి ట్రంప్ సర్కారు లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేసే ప్రణాళిక వేసింది. అమెరికా వర్సిటీల్లో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత అక్కడే పని చేయాలను కుంటున్న స్టూడెంట్స్ నుంచి లక్ష డాలర్లు వసూల్ చేసే ఆలోచనలో ట్రంప్ సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. వాల్ స్ట్రీట్ జర్నల్ దీనిపై కథనాన్ని రాసింది. హెచ్1-బీ వీసాదారుల నుంచి లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేయాలన్న ప్రతిపాదనను అమెరికా కోర్టు కొట్టివేయడంతో.. ట్రంప్ సర్కారు కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నది. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్-1 వీసాలకు ఎక్స్‌టెన్షన్‌గా భావించే ఆప్టికల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ వీసాలపై అధిక ఫీజును వసూల్ చేయాలని ఆ దేశ హోంశాఖ భావిస్తున్నట్లు ద వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో వెల్లడించింది. ఓపీటీ ప్రోగ్రామ్ ప్రకారం విదేశీ విద్యార్థులు తాము విద్యను పూర్తి చేసుకున్న ప్రాంతంలో సుమారు మూడేళ్ల వరకు పనిచేసే అవకాశం ఉంటుంది.

...మిగతా 2 లో...

## ప్రధాని మోడీ
# వీడియో మార్ఫింగ్
- మెటాపై సైబర్ క్రైమ్ పోలీసుల కేసు
- పులువురు సోషల్ మీడియా యూజర్లపైనా కేసు

హైదరాబాద్,జులై31(ప్రజా సీమ):

భారత ప్రభుత్వం, ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' మధ్య కొనసా గుతున్న వివాదం మరింత ముదిరింది. కేంద్ర మంత్రిత్వ శాఖ గురువారం మెటాకు మరోసారి నోటీసులు జారీ చేయగా, తాజాగా హైదరాబాద్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. మెటా ఇండియా హెడ్ అరుణ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు సోషల్ మీడియా యూజర్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి సంబం ధించిన ఓ వీడియోను ఎఐ సాంకేతికతతో మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.సీజేపీ నిరసన సరల్ అయినట్లు విచారణలో తేలింది. ఈ విజువల్స్ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, నూతన భారతీయ న్యాయ సంహిత , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ఈ డీప్‌ఫేక్ వీడియోలను ఎవరు సృష్టించారు? సోషల్ మీడియాలో ఇవి అంత విస్తృతంగా ఎలా వ్యాపించాయి? లాట్‌ఫామ్స్ వద్ద ఉన్న భద్రతా చర్యలు వీటిని అడ్డుకోవడంలో సరిపోలేదా?

...మిగతా 2 లో...

# విశాఖపట్నం ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు..

మొదటిపేజీ తరువాయి

ఆగస్టు 1న భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో.. పర్యాటక శాఖ చేపట్టిన ఈ కర్టెన్ రైజర్ కార్యక్రమం ఆహుతులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ఉత్తరాంధ్ర ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాలంటే అభివృద్ధి, రవాణా అనుసంధానత (కనెక్టివిటీ) ఎంతో అవసరం. రైలు, రోడ్డు, ఆకాశ, జల మార్గాల ద్వారా సమర్థవంతమైన కనెక్టివిటీ ఏర్పడితే పరిశ్రమలు వస్తాయి, పర్యాటకరంగం విస్తరిస్తుంది, తద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరుగుతుంది. ఈ ప్రాంతానికి అంతర్జాతీయ విమానాశ్రయం రావడం ఎంతో ఆనందదాయకం. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు" అని నామకరణం చేశారని గుర్తుచేస్తూ, ప్రజా కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని" మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. విమానాశ్రయ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతన్నలకు కృతజ్ఞతలు తెలుపుతూ సైకత శిల్పంలో "థాంక్స్ ఫార్మర్స్" అని సముచితంగా పొందుపరచడం అభినందనీయం అని మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నమూనాను సైకత శిల్పంగా మలచడం అద్భుతంగా ఉందని కొనియాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పచ్చదనం, పరిశుభ్రత, పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తూ ఋషికొండ బీచ్ 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపు పొందడం గర్వకారణం అని పేర్కొన్నారు. బీచ్‌ను నిరంతరం శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వల్లే ఈ గుర్తింపు కొనసాగుతోందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పర్యాటకులు ఎవరూ ప్లాస్టిక్ వ్యర్థాలను బీచ్‌లో పడేసి దీని ఔన్నత్యాన్ని దెబ్బతీయవద్దని, ప్లాస్టిక్ వల్ల గుర్తింపు కోల్పోతే రాష్ట్రానికే అప్రతిష్ట వస్తుందని హితవు పలికారు.

# ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సిఎం దృష్టి...

విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని గర్జించిన ధీరుడు బాలగంగాధర తిలక్ -నేడు అయిన వర్ధంతి

(ప్రజా సీమ))

స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని స్వాతంత్ర పోరాటంలో గర్జించిన ధీరుడు లోకమాన్య బాలగంగాధరతిలక్. దేశవ్యాప్తంగా సామాన్యప్రజల్ని భారతజాతీయోద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో బాలగంగాధర తిలక్ సఫలీకృతుడయ్యారు. అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడు గా భావిస్తారు. అతను జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించడం తో ఆయనను భారతజాతీయోద్యమ పితగా పేర్కొంటారు. ఇతనికి లోకమాన్య అనే బిరుదు కూడా ఉంది. మహాత్మా గాంధీ అతన్ని "ఆధునిక భారతదేశపు మేకర్" అని పిలిచారు. బాలగంగాధరతిలక్ 1856 జులై 23వ తేదీన మహారాష్ట్ర లోని రత్నగిరిలో జన్మించాడు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు. తల్లి పార్వతీ బాయి ఆధ్యాత్మిక సంపన్నురాలు, బాల్యం లో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణితశాస్త్రంలో ఆయన విశేష ప్రతిభ కనబరచేవాడు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటితనం ఆయనకు సహజం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్యనభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకడు. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు ఆయన తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకువచ్చింది. పుణె ఆంగ్లోవెర్నాకులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్యసించాడు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే ఆయన తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయాడు. మెట్రిక్యులేషన్ చదువుతున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక దక్కన్ కళాశాలలో చేరాడు. 1877లో తిలక్ గణితశాస్త్రంలో ప్రథమశ్రేణిలో పట్టభద్రుడయ్యాడు. ఆ తర్వాత తనచదువును కొనసాగించి ఎల్.ఎల్.బి. పట్టా కూడా పొందాడు తిలక్. 1890లో కాంగ్రెస్ లో సభ్యుడుగా చేరాడు. కానీ త్వరలోనే తిలక్ కు కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని నమ్మాడు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరివారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను "ప్రార్థించు, వినతి, నిరసన" చెయ్యడానికే పరిమితమైంది. తిలక్ దాని గురించి చాలా ఘాటైన విమర్శలు చేశాడు. "మీరు సంవత్సరానికొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు." అని, "అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునేవాళ్ళ సంఘం (బెగ్గర్స్ ఇన్స్టిట్యూషన్)" అన్నాడు. కాంగ్రెస్ సమావేశాలను 3-దే తమాషాగా అభివర్ణించాడు. "స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను." అని గర్జించాడు.""1907లో మహారాష్ట్రలోని సూరత్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోయింది. మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టుకున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్ మద్దతుదారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంతా ఒకటయారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్యవిద్యావిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిచాడు - అది భారతీయ సాంస్కృతికవారసత్వాన్ని అగౌరవపరచి భారతీయ విద్యార్థులను చిన్నబుచ్చేవిధంగా ఉందని. ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చనే ఉద్దేశం బాలగంగాధరతిలక్ ది. భారతీయులకు భారతీయ సంస్కృతి గురించి, భారతదేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం. అందుకే అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ని స్థాపించాడు. ఆ తర్వాత తాను నడిపిన పత్రికలు మరాఠా(ఆంగ్ల పత్రిక), కేసరి(మరాఠీ పత్రిక) లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశాడు. బాల్యవివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించాడు. జాతీయస్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలిపెట్టలేదు. మొట్టమొదటిసారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం తిలక్ మొదలుపెట్టాడు. పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో తిలక్ కు ఒకటిన్నరేళ్ళు కారాగారశిక్ష పడింది. విడుదలయ్యాక స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించాడు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆరేళ్ళు ప్రవాసశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే గీతారహస్యం అనే పుస్తకం రాశాడు, చరిత్రకారుడు కూడా. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని అభిప్రాయం. 1916 ఏప్రిల్ లో హోంరూల్ లీగ్ను స్థాపించి దాని లక్ష్యాలను వివరిస్తూ మధ్యభారతదేశంలో గ్రామగ్రామానా తిరిగాడు. అనీబిసెంటు అదే సంవత్సరం సెప్టెంబర్లో మొదలుపెట్టి హోంరూల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసింది. ఆ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో ఒక కోర్టుకేసులో లండనుకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడే, అంటే 1917 ఆగస్టులో అప్పటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాంటేగు బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన భారతదేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి వీలుగా అన్ని పాలనాంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యాన్నివ్వడమే ప్రభుత్వ విధానమని బ్రిటిష్ ప్రభుత్వం తరపున ప్రకటించాడు. బాధ్యతాయుత ప్రభుత్వమంటే ఎవరికి బాధ్యత వహించే ప్రభుత్వమో, అధిక ప్రాధాన్యమంటే ఎంత ప్రాధాన్యమో, అసలు అది ఎప్పుడిస్తారో ఏదీ స్పష్టంగా లేదు. కానీ బ్రిటిష్ ప్రభుత్వ నిజాయితీని నమ్మిన అనీబిసెంటు ఆ ప్రకటనతో ఉద్యమాన్ని ఆపేసి ప్రభుత్వానికి తన మద్దతు ప్రకటించింది. అలా ఇద్దరు నాయకులదీ చెరొకదారీ కావడంతో హోంరూల్ ఉద్యమం చల్లబడిపోయింది. కానీ ప్రజల్లో తిలక్ రగిలించిన స్ఫూర్తి మాత్రం కొనసాగింది. 1920 ఆగస్టు 1వ తేదీన బొంబాయిలో 64 ఏళ్ల వయసులో బాలగంగాధర్ తిలక్ స్వర్గస్తులయ్యారు.



## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి

ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎ÷-లోటింగ్ సోలార్ ప్యానెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

## నిబద్ధత కలిగిన ఉద్యమనాయకుడు పెద్ది

మొదటిపేజీ తరువాయి

నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి, విషాదానికి గురిచేసిందని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆయన కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు వస్తారనే ఆశతో ఎదురుచూశాం.. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్త ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని కేటీఆర్ అన్నారు. ఉద్యమ ఆశయాలను జీవితాంతం నమ్మి, ప్రజల పక్షాన నిలబడి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఎప్పటికీ గుర్తుండిపోతారని తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం భారత రాష్ట్ర సమితి పార్టీకి మాత్రమే కాదు, తెలంగాణ సమాజానికి కూడా తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. ఆయన చూపిన నిబద్ధత, సేవా తపన, ఉద్యమ స్ఫూర్తి పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కేటీఆర్ ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు.

## తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో, వరంగల్లు జిల్లా ఉద్యమంలో, తనతోపాటు కలిసి నడిచిన జ్ఞాపకాలను కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషి విఫలం కావడం పట్ల కేసీఆర్ మనోవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం కొనసాగిస్తూ సాగించిన రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు. పోరాటాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట గడ్డపై బీఆర్ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి, మొక్కవోని ధైర్యంతో ఉద్యమించిన ధీరుడు సుదర్శన్ రెడ్డి అని కేసీఆర్ గారు కొనియాడారు. ఉద్యమకాలం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో, పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధి లోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. పార్టీ పట్ల అత్యంత విధేయతతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఒత్తిళ్లు, నాన్-బెయిలబుల్ కేసులు, జైలు నిర్బంధాలకు కూడా లొంగని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ పటిమ, ధైర్య సాహసాలు, స్ఫూర్తి, ఆయన చేసిన సేవలు నియోజకవర్గ కార్యకర్తలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకుంటాయని అన్నారు. పెద్దిని కోల్పోయి శోక తప్త హృదయులై ఉన్న భార్యాపిల్లలకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని అధినేత సూచించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, పెద్ది కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులకు, కేసీఆర్ గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయుడు బిరుదు మధు కు ఘన సన్మానం

(ప్రజా సీమ)

30 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందించి ఎంతోమంది విద్యార్థుల ఉన్నతికి బాటలు వేసిన స్కూల్ అసిస్టెంట్ (సోషల్) బిరుదు మధుసూదన్ ని ఆయన శిష్యులు ప్రజాక్రాంతి పత్రిక స్టాఫ్ రిపోర్టర్ పెండ్యాల రామ్ కుమార్, పెండ్యాల శ్రీనిధి లు శుక్రవారం మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లోని కళా వేదికలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెండ్యాల రామ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి, తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఉపాధ్యాయ సంఘ నేతగా కీలక భూమిక ను మధు సార్ పోషించారని కొనియాడారు. మధు సార్ శేష జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుదాడి సుమలత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గీట్లభరత్ రెడ్డి, కృష్ణారెడ్డి, పోచయ్య, పనకంటి శ్రీకాంత్, రవీందర్,చౌదరపు శ్రీనివాస్, శేషాద్రి, దొంతుల కుమార్, ఉమా మహేష్, విజయ కుమార్, శంకరయ్య, మాధవి, కొమురోజు శ్రీనివాస్, మంజుల, రమేష్, కేశవులు, సురేష్ , మహిత, రజిత లతో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పధాని మోడీ వీడియో మార్ఫింగ్

మొదటిపేజీ తరువాయి

అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారు. వీటిని రూపొందించి, షేర్ చేసిన ప్రతి ఒక్కరి పాత్రపై ఆరా తీస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మెటా ప్రతినిధులను పిలిపించి, ఎలాట్‌ఫామ్‌లలో ంఎ స్కామ్‌లు, నకిలీ ప్రకటనలు, మార్ఫింగ్ కంటెంట్‌ను గుర్తించి తొలగించే ప్రక్రియపై వివరణ కోరారు. దీనిపై స్పందించిన మెటా ప్రతినిధులు అధికారుల ముందు హాజరై, తమ వద్ద ఉన్న కంటెంట్ మోడరేషన్ విధానాలు, నిబంధనల వివరాలను సమర్పించారు. ప్రస్తుతం ఈ విచారణ ప్రాథమిక దశలోనే ఉందని పోలీసులు స్పష్టం చేశారు. డిజిటల్ ఆధారాల ప్రకారమే అన్ని ఆరోపణలను పరిశీలిస్తామని, ప్రస్తుతం ఎవరిపై నేరం రుజువు కాలేదని, దర్యాప్తు ఫలితాల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు.

# అమెరికా మార్కెట్ చరిత్రలో మైక్రోసాఫ్ట్ రికార్డు

మొదటిపేజీ తరువాయి

ఫలితంగా ఒక్క రోజులోనే పొందిన ఈ అదనపు మార్కెట్ విలువ, దక్షిణాఫ్రికా, వియత్నాం, టర్కీ వంటి దేశాల మొత్తం స్టాక్ మార్కెట్ విలువల కంటే చాలా పెద్దది కావడం విశేషం. ఈ చరిత్రాత్మక ర్యాలీ వెనుక ఉన్న ప్రధాన కారణం మైక్రోసాఫ్ట్‌కు చెందిన 'అజూర్' క్లౌడ్ బిజినెస్. విశ్లేషకులు ఊహించిన దానికంటే అజూర్ క్లౌడ్ ఆదాయం మెరుగైన వృద్ధిని కనబరిచింది. గత కొద్ది కాలంగా మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక వసతులు, డేటా సెంటర్లు, చిప్‌లపై బిలియన్ల కొద్దీ డాలర్లను గుమ్మరిస్తోంది. ఈ భారీ పెట్టుబడులు నిజంగానే లాభాలను తెచ్చిపెడతాయా అనే సందేహాలకు ఈ ఆర్థిక ఫలితాలు స్పష్టమైన సానుకూల సమాధానాన్ని ఇచ్చాయి. అయితే మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ విజయం ఆ అనుమానాలను పటాపంచలు చేసింది. కార్పొరేట్ ప్రపంచం ఏఐ సేవలకు భారీగా ఆర్డర్లు ఇస్తోందని, ఆ డిమాండ్‌ను అందుకోగల క్లౌడ్ సంస్థలకు ఇది బంగారు అవకాశమని నిరూపితమైంది. మైక్రోసాఫ్ట్ సాధించిన ఈ రికార్డు వృద్ధి.. ఎన్విడియా, అమెజాన్, ఆల్ఫాబెట్ (గూగుల్) వంటి ఇతర ఏఐ ఆధారిత దిగ్గజాలపై కూడా మార్కెట్ విశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

## విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

మొదటిపేజీ తరువాయి

2024 నాటి రికార్డుల ప్రకారం సుమారు 4 లక్షల 19వేల విదేశీ విద్యార్థులు ఓపీటీ స్కీమ్ కింద అమెరికాలో పనిచేస్తున్నట్లు తెలిసింది. హెచ్1-బీ వీసాదారులపై లక్ష డాలర్ల ఫీజును వసూల్ చేయడాన్ని అమెరికాలోని టెకీ కంపెనీలు వ్యతిరేకించాయి. అమెరికా వర్సిటీల్లో చదివే విద్యార్థులకు ఆ కంపెనీలే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటాయి.

## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ పక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. యూపిఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్ధిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

## హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగం

మొదటిపేజీ తరువాయి

హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగంపై సంబంధిత అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పలు అశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశర చేశారు. చికిత్స ప్యాకేజీ రేట్లపై సమగ్ర సమీక్షకు నిర్ణయించినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ, సబ్ కమిటీల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా ఆస్పత్రుల సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎస్ సంజయ్ జాజు మార్గనిర్దేశర చేశారు. 24 గంటల హెల్ప్ సిస్టమ్, వేగవంతమైన అనుమతి పక్రియ చేపట్టాలని సూచించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆలస్యం లేకుండా వైద్య సహాయం అందజేయాలని ఆదేశించారు. పారదర్శకంగా, సమర్థవంతంగా ట్రస్ట్ నిర్వహించాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు.

ప్రజాసీమ

# సంపాదకీయం

## పార్లమెంట్‌ను సాగనివ్వని . లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ !

పార్లమెంట్ సజావుగా సాగడం లేదు. వారం దాటినా కార్యక్రమాలు చేపట్టలేక పోయారు. కేవలం పేపర్ లీక్ బిల్లు మాత్రం ఆమోదం పొందింది. ఇక అనేకానేక సమస్యలు ఉన్నా వాటిపై చర్చ సాగుతుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే గతంలోనూ ఇలాగే సాగింది. గత పార్లమెంట్ రికార్డును పరిశీలిస్తే ఇదే కనిపిస్తుంది. విపక్షాలు కేవలం ఆందోళనలతో పార్లమెంట్‌ను స్తంభింప చేస్తున్నారు. పార్లమెంట్‌లో లాఠీఛార్జ్÷–పై చర్చకు పట్టుబట్టడం ద్వారా తమ మొండి వైఖరిని కనబరుస్తున్నారు. పార్లమెంట్ బయటా ప్లకార్డులతో ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ వాడడంపై నిలదీస్తున్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తుండడంతో సభ సాగడం లేదు. ఇలా ఉభయసభలు రోజూ వాయిదా పడుతూనే ఉన్నాయి. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే బలప్రయోగానికి దిగడంపై ప్రతిపక్ష పార్టీలు హక్కుల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే జంతర్ మంతర్ ఘటనలో పలుఉవరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొందరి తలలు పగిలాయి. ఎందరో రక్తమోడారు. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదని ఆయా కుటుంబాలు వాపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తయితే పోలీసులు రెండురకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటారు. ఆందోళనలను అణచివేయడంతో పాటు, తమతను తాము కాపాడుకుంటూ, పై అధికారులను కాపాడాలి. ఈ సందర్భంగా వారు విధిలేని సమయంలో లాఠీఛార్జ్‌కు పాల్పడాల్సి వస్తుంది. ఇకపోతే అనేక సందర్భాల్లో అతిగా కూడా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయి. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం ఎలాంటి గుంపునైనా చెదరగొట్టడానికి నోటీసులు ఇచ్చిన తర్వాతే బలప్రయోగం చేయాలి. మానవ హక్కుల కమిషన్ నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్, హెచ్చరికల తర్వాతే అత్యల్ప బలాన్ని ఉపయోగించాలి. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను క్షేత్రస్థాయిలో పోలీసులు పూర్తిగా కాలరాస్తున్నారు. అరెస్టు సమయంలో పాటించాల్సిన చట్టబద్ధమైన పక్రియలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. అరెస్టు నిబంధనలు ఎల్లప్పుడూ పాటిస్తున్నామని కేవలం 41 శాతం మంది పోలీసులు మాత్రమే అంగీకరిస్తున్నారు. అరెస్టు చేసిన వ్యక్తులకు కారణాలు చెప్పడం, వైద్య పరీక్షలు నిర్వహించడం వంటివి సరిగ్గా జరగడం లేదు. నిందితులు తమ న్యాయవాదిని సంప్రదించే హక్కును శాశ్వతంగా రద్దు చేయాలని 20 శాతం మంది పోలీసులు వాదిస్తున్నారు. లాఠీఛార్జీలు, హింసాత్మక సంఘటనల్లో గాయపడిన పౌరుల లెక్కల విషయంలో అధికారిక గణాంకాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు, కస్టడీ మరణాల వివరాల సేకరణలో మన డేటా వ్యవస్థ విఫల మవుతోంది. పోలీస్ వ్యవస్థలో సమూల సంస్కరణలు తేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పౌరుల హక్కుల రక్షణతో పాటు చట్ట పాలన సక్రమంగా సాగేలా చూడటమే ప్రజాస్వా మ్యానికి శ్రీరామరక్ష. ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ మార్గాలను ఎంచుకోవడం పోలీసు వ్యవస్థకే తీవ్ర నష్టం కలిగిస్తుంది. పోలీసులు చట్టానికి లోబడి పనిచేసేలా ఉన్నతాధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. శిక్షణ సమయంలో మానవ హక్కుల పట్ల అవగాహన పెంచడం ద్వారానే పౌర హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుంది. కానీ స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా 2025 సర్వేలో వెల్లడైన నిజాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. 17 రాష్ట్రాల్లోని 8,276 మంది పోలీసుల అభిప్రాయాలను సేకరించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎక్కువ మంది తమ చర్యలపై ఎలాంటి విచారణ ఉండకూడదని భావిస్తున్నారు. ఈ సర్వేలో వెల్లడైన గణాంకాలు దేశంలో పోలీసుల అధికార దుర్వినియోగానికి అద్దం పడుతున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 70 శాతానికి పైగా పోలీసులు బాధ్యతల నిర్వహణలో బలప్రయోగం చేసినా తమపై ఎలాంటి శిక్ష పడకూడదని స్పష్టం చేస్తున్నారు. కోర్టు విచారణ లేకుండానే అనుమానితులను అరెస్టు చేసి డిటైన్ చేసే అధికారం పోలీసులకు ఉండాలని 69 శాతం మంది కోరుకుంటున్నారు. ప్రజల్లో భయం పుట్టించడానికి కఠిన పద్ధతులు ఉపయోగించడం అత్యంత అవసరమని 55 శాతం మంది పోలీసులు అభిప్రాయపడ్డారు. నిరసనకారులపై లాఠీఛార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగాలు చూస్తున్నప్పుడు ప్రతీ ఒక్కరి మనసులో మెదిలే ప్రశ్న ఇది. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించడానికి సమాజం నుంచి వస్తున్న ఒత్తిడే కారణమని పోలీసులు చెబుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో అమాయకులు సైతం పోలీసుల ఆగడాలకు బలవుతున్నారు. నిందితులపై తీవ్రంగా విరుచుకుపడటానికి ప్రజల ఒత్తిడే ప్రధాన కారణమని మూడింట రెండు వంతుల మంది పోలీసులు చెబుతున్నారు. . నేరాల నియంత్రణకు అసాంఘిక శక్తుల ముందస్తు అరెస్టులు చాలా ఉపయోగపడతాయని 48 శాతం మంది స్పష్టం చేశారు. నిర్బంధాల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని 43 శాతం మంది కోరుతున్నారు. 2024 రైతు ఆందోళనలు, మణిపూర్ నిరసనల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు గాయపడినా ఎన్‌సిఆర్‌బి రికార్డుల్లో కేవలం ఇద్దరేనని చూపించారు. ఈ క్రమంలో ఆందోళనల సమయంలో పోలీసుల తీరును విమర్శించే వారు, వాటిని ఎలా కంట్రోల్ చేయాలో చెప్పాల్సి ఉంది. పోలీసులకు సరైన దిశానిర్దేశం చేయాలి.

## పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులకు ఘన సన్మానం

### సేవలను కొనియాడిన కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

కాకినాడ పోలీసు శాఖలో సుదీర్ఘకాలం విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, ఐపీఎస్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో అసిస్టెంట్ ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఎల్.కె. అర్జునుడు, కాకినాడ ట్రాఫిక్–1 పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన టి. బాబూరావు పదవీ విరమణ పొందిన సందర్భంగా వారికి శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఇద్దరు అధికారులు చూపిన అంకితభావం, క్రమశిక్షణ ఆదర్శప్రాయమని కొనియాడారు. వారి పదవీకాలంలో అందించిన సేవలను ప్రశంసిస్తూ, పదవీ విరమణ అనంతర జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.వి.వి. సత్యనారాయణమూర్తి, సీసీ ఎస్. రాంబాబు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యమూర్తి, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అవసరమైతే దీనిని ఈనాడు లేదా ఆంధ్రజ్యోతి ఫ్రంట్‌పేజీ వార్తా శైలిలో మరింత పదునైన శీర్షికలు, ఉపశీర్షికలతో కూడా సిద్ధం చేయగలను.



## ప్రభుత్వ స్థలాలు ఆస్తుల పరిరక్షణకు వాచ్ డాగ్ కమిటీలు

### కాకినాడ జేసి అపూర్వ భరత్

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

ప్రభుత్వ స్థలాలు, ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా వాచ్ డాగ్ కమిటీలు పర్యవేక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సంబంధిత ఇంజనీర్లు, అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఏలేరు ఇరిగేషన్ డివిజన్, ఈస్ట్రన్ డివిజన్, డ్రైనేజీ డివిజన్, పంచాయతీల్లో ఆక్రమణలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు పరచాలని? ఆయన వివరించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన వాచ్ డాగ్ కమిటీ సమావేశాన్ని స్థానిక కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఏలేరు ఇరిగేషన్, డివిజన్ గోదావరి ఈస్ట్ డివిజన్, డ్రైనేజీ డివిజన్ పంచాయితీల్లో బరియల్ గ్రౌండ్లు, ఇతర ఆక్రమణలపై ఆయా డివిజన్ల కార్య నిర్వహక ఇంజనీర్లు జిల్లా పంచాయితీ అధికారులతో ఇప్పటి వరకు జరిగిన ఆక్రమణలపై తీసుకున్న చర్యలు, ఆక్రమణదారులకు నోటీసులు జారీ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఏలేరు ఇరిగేషన్ డివిజన్, ఈస్ట్రన్ డివిజన్, డ్రైనేజీ డివిజన్, గ్రామ పంచాయితీ డివిజన్లతో కలిపి 4 విభాగాల్లో ఒక్కొక్క రోజు ఒక్కొక్క చోట వేదికను ఏర్పాటు చేసి ఆక్రమణలపై తనిఖీలు నిర్వహించేలా కార్యాచరణ సిద్ధంచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు, ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా వాచ్ కమిటీ పర్యవేక్షణ ఉండాలన్నారు. జల వనరులు, డ్రైనేజీలు, చెరువులు, శ్మశాన వాటికలు, ప్రభుత్వ స్థలాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమణలకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఆక్రమణలను ప్రారంభ దశలోనే గుర్తించి అడ్డుకోవడానికి వాచ్ కమిటీ సభ్యులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇరిగేషన్, డ్రైనేజీ, పంచాయతీ, రెవెన్యూ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ భూముల హద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. ఇప్పటికే గుర్తించిన ఆక్రమణలపై చట్టపరమైన నోటీసులు జారీ చేసి, తక్షణమే వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలు, కాలువలు, బరియల్ గ్రౌండ్లకు సంబంధించి స్పష్టమైన రికార్డులను నిర్వహించాలని, భవిష్యత్తులో ఆక్రమణలకు తావు లేకుండా రక్షణ చర్యలు, కంచెలు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.? ప్రభుత్వ ఆస్తుల సంరక్షణలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమా వేశంలో డిపిఓ రవికుమార్, డ్రైనేజీ విభాగం ఏఈ సుబ్బారావు, జూనియర్ ఇంజనీర్ కీర్తి, జల వనరుల శాఖ డిఈ. హేమలత, ఏఈ. వీరబాబు, భూ పరిపాలన సెక్షన్ అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే వర్మ

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేసి, పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై స్వల్పంగా చర్చించినట్లు సమాచారం. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వైసిపి సోషల్ మీడియా విభాగం నాయకులు.

రైల్వే కోడూరు/ తాడేపల్లి ( ప్రజాసీమ )

కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు లి ఆదేశాల మేరకు తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నందు వైసీపీ రాష్ట్ర పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జూలై 31 శుక్రవారం నాడు జరిగిన స్టేట్ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా విభాగ సమావేశానికి రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి హాజరైన నియోజవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు దామర్ల సాయి గణేష్, లక్కిరెడ్డి రాజారెడ్డి, సోషల్ మీడియా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరేష్ మరియు అన్నమయ్య జిల్లాల నియోజకవర్గాల సోషల్ మీడియా అధ్యక్షులు. ఈ సందర్భంగా సజ్జలను శాలువాతో సత్కరించిన సోషల్ మీడియా నాయకులు



## స్వచ్ఛమైన స్నేహానికి సరైన నిర్వచనం కే.ఎస్.కరీం

### - 11వ రోజు స్మారక దినోత్సవానికి తరలివచ్చిన మిత్రబృందం

మదనపల్లె (ప్రజా సీమ) :

స్నేహానికి సరైన నిర్వచనం చెప్పిన వ్యక్తి కే.ఎస్.కరీం అని వైకాపా మదనపల్లి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కదిరి రోడ్డులో గల సూర్య ఫంక్షన్ హాల్ నందు మిత్ర బృందం ఆధ్వర్యంలో కె.ఎస్.కరీం 11వ రోజు స్మారక కార్యక్రమం నిర్వహించారు. ఈ స్మారక కార్యక్రమానికి హర్షవర్ధన్ రెడ్డితోపాటు కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ జోలపాళ్యం దేవేంద్ర (చిన్ని), మేకల విజయ మోహన్, ఇతర మిత్రులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరినీ ఆప్యాయంగా ప్రేమగా పలకరించే కరీం భౌతికంగా మా మధ్య లేకున్నప్పటికీ ఆయన జ్ఞాపకాలు మాలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. చిన్న వయసులోనే ఆయన అకాల మరణం మమ్మల్ని కలచివేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



## నాగలమను వీధిలో "పీర్ల చావిడి" వద్ద 144 సెక్షన్ అమలు

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట నాగలమను వీధిలో పీర్ల చావిడివద్ద 144 సెక్షన్ అమలు చేసిన జిల్లా ఏస్పీ. మతకలహాలు లేపితే కఠిన చర్యలు తప్పవు అని టౌన్ సీఐ బి.నాగార్జున తెలిపారు. కడప జిల్లా రాజంపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నాగార్జున శుక్రవారం రాజంపేట పట్టణం నాగలమాను వీధి లో పీర్ల చావిడి వద్ద మాట్లాడుతు కడప జిల్లా ఏస్పీ సెల్కె నచికేత్ విశ్వనాధ్ ఐపీస్ ఆదేశాలు మేరకు రాజంపేట పట్టణం నాగలమాను వీధి, పీర్లచావిడి, సర్వే నెంబర్ 981– 1గా3 స్థల విషయం లో ఈ నెల 29 వ తేదిన హిందూ కమ్యూనిటీ మరియు ముస్లిం కమ్యూనిటీ వాళ్ళు గుంపులుగా చేరి స్థలం విషయం లో వాదులాడుకోవటనికి ప్రయత్నించడం జరిగింది. ఈ విషయం రాజంపేట తహసీల్దార్ పి. సిద్దయ్య, సెక్షన్ 163 (బి యన్ యస్ యస్ )మరియు (144 క్రైం, పి సి )ఆర్డర్ ప్రకారం యం సి. నెంబర్ 37/2026, ను నేడు శుక్రవారం జారీ చేశారు. కావున రాజంపేట పట్టణం మరియు పీర్ల చావిడి నందు ఎవరు కూడా 5 మంది కంటే ఎక్కువ గుమికూడడం, ఆలాగే మరణాయుధాలు ధరించడం, అవస్థవాలును ప్రచారం చేయడం, నిజ నిజాలు తెలియకుండా సోషల్ మీడియాలో పోస్టు చేయడం, పూర్తిగా నిషేదించబడినది అని సిఐ తెలిపారు. కావున ఈ విషయాన్ని ప్రజలందురు గమనించలని తెలియజేశారు. ప్రజలు పీర్ల చావిడి స్థలం కోసం, హిందూ మరియు ముస్లిం ఇంకా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణం యస్ ఐ, వెంకటేష్, ఏ యస్ ఐ. వర్మ, కొండయ్య మరియు పోలీస్ బృందం పాల్గొన్నారు.



# గొల్లప్రోలులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కాకినాడ జిల్లా(ప్రజా సీమ )**

గొల్లప్రోలుముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సాయం పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం గొల్లప్రోలు టీడీపీ కార్యాలయంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గొల్లప్రోలు మున్సిపాలిటీ 20వ వార్డు ఈబీసీ కాలనీకి చెందిన గానుగుల గణపతికి వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.40 వేల సాయం చెక్కును గుండ్ర సుబ్బారావు అందజేశారు. అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆర్థిక సాయం మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కూటమి ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## శాకాంబరీగా కనువిందు చేసిన కనకదుర్గమ్మ

కాకినాడ జిల్లా గొల్లప్రోలు పురపాలక సంఘం పరిధిలోని కరణంగారి తోటలో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు శుక్రవారం శాకాంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన శాకాంబరీ మహోత్సవంలో సుమారు ఒక టన్ను కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణమంతా పచ్చదనంతో కళకళలాడేలా తీర్చిదిద్దారు.శాకాంబరీ దేవిని ఆరాధిస్తే సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండుతాయని భక్తుల విశ్వాసం. ప్రకృతి మాత స్వరూపంలో హరిత వర్ణ రూపిణిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.ఆలయ కమిటీ చైర్మన్ గరగ తాతాజీ, పిడక బాబురావు, కమిటీ సభ్యులు భక్తులకు దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు.





## శ్రీ ప్రత్యూష హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**పుల్లంపేట,ప్రజా సీమ:**

శ్రీ ప్రత్యూష హైస్కూల్‌లో శుక్రవారం ఎన్‌పీసీవీ ) కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పోలిచెర్ల ఓబులేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు సుమారు 170 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం 30 మంది విద్యార్థులకు కళ్లద్దాలు అవసరమని వైద్యులు గుర్తించి, వారికి అవసరమైన కళ్లద్దాలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి.వి. రాజశేఖర్, ఇన్‌చార్జిలు నరసింహులు, వి. రవీంద్రబాబు (రవి), రాధ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.డాక్టర్ పోలిచెర్ల ఓబులేష్‌కు సహాయకులుగా పి. మహేష్, ఏఎన్ఎం ఎల్. నీలిమ, ఆశా వర్కర్ ప్రమీల సేవలందించారు. విద్యార్థుల కంటి ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పాఠశాల యాజమాన్యం అభినందించింది.



# భూముల రీసర్వేలో లోపాలను అధిగమించాలి

**- పిజిఆర్ఎస్,రెవెన్యూ సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి**

**- టిడిపి సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ విజ్ఞప్తి**

**మదనపల్లె (ప్రజా సీమ)**

ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియలో లోపాలను సరిదిద్ది,రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం నిమ్మనపల్లి కూడలిలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రీసర్వే ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చూస్తుందని అయితే రెవెన్యూ అధికారుల అవగాహన రాహిత్యం వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. 30 సంవత్సరాల క్రితం ఏదైనా డీకేటి భూమిని కొనుగోలు చేసిన రైతు మ్యూటేషన్ ద్వారా వన్ బి పొంది ఆ భూమిని సాగు చేసుకుంటూ అనుభవంలో ఉంచుకుంటా డన్నారు.అయితే రెవెన్యూ అధికారులు సదరు భూమికి పట్టాలేని కారణంగా పూర్వపు యజమానులకు పాస్ పుస్తకాలు ఇస్తామని చెబుతున్నారని,ఇది కొత్త సమస్యలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించే విధంగా తహసిల్దార్లను ఆదేశించాలన్నారు.22ఎ నిషేధిత భూముల సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు న్యాయస్థానం ఆదేశించిన రెవెన్యూ అధికారులు మొద్దు నిద్ర లేవడం లేదని ఆరోపించారు.ఇక ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న పీజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు.బాధితుడు ఏదైనా ఒక సమస్యపై పలుమార్లు అర్జీలు సమర్పిస్తున్నప్పటికీ పరిష్కారం కాలేదన్నారు.దీనిపై లోతుగా విశ్లేషణ జరపాలని కోరారు.మరీ ముఖ్యంగా గ్రామాలలో భూ సమస్యల అధికంగా ఉన్నాయని విఆర్వోలు,రెవెన్యూ సిబ్బందిని చూస్తే రైతన్నలు బెంబేలెత్తిపోతున్నారని మ్యూటేషన్,పాసుపుస్తకాలు,అడంగల్ వంటి పనులు చేయడం కోసం లంచాలు డిమాండ్ చేయడం,తీవ్ర జాప్యం చేయడం దురదృష్టకరమన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ప్రభుత్వమని,ఇందుకు అధికారులు సహకరిస్తే అంతా సజావుగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.పీజీఆర్ఎస్ అర్జీల సమస్యల పరిష్కారం,రెవిన్యూ సమస్యలను అధిగమించడానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున,మాజీ సర్పంచ్ రాజన్న,రెడ్డెప్ప,లోకేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ కోటా పేరుతో అనుకూలమైన వారికి టీచర్ పోస్టులు





**- మెగా డీఎస్సీలో అక్రమాలపై సీబీఐ చేత విచారణ జరిపించాలి**

**- మంత్రి లోకేష్ రాజీనామాకు యువత డిమాండ్**

**- మాజీ మంత్రి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి**

**- వైసీపీ శ్రేణులతో కలిసి జేసీకి వినతి పత్రం సమర్పణ**

**మదనపల్లె (ప్రజా సీమ)**

: మెగా డీఎస్సీ-2025లో చోటు చేసుకున్న అక్రమాలపై సిబిఐ చేత విచారణ జరిపించాలని మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.డీఎస్సీలో చోటు చేసుకున్న అవకతవకలపై శుక్రవారం అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మకు వైయస్సార్సిపి జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మదనపల్లెసమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,నియోజకవర్గ పరిశీలకులు అనూష రెడ్డితో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ డీఎస్సీలో అభ్యర్థులకు అన్యాయం జరిగిందని,స్పోర్ట్స్ కోటా పేరుతో ఉద్యోగాలు కావలసిన వారికి ఇచ్చుకున్నారని, అది కూడా యూనివర్సిటీ, కాలేజీ స్థాయిలో ఆడిన వారికి ప్రాధాన్యతనిచ్చారని,జాతీయ స్థాయిలో ఆడిన వారిని పక్కన పెట్టారని ఆరోపించారు.మెగా డీఎస్సీ అని చెప్పి కేవలం 16 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని,మొత్తం 3 లక్షల మంది అభ్యర్థులు హాజరైన పరీక్షను కూడా సరిగ్గా నిర్వహించలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శలు గుప్పించారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏకంగా 1.25 లక్షల గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల నియామకాలు చేపట్టామని,ఇందుకోసం ఏకంగా 26 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని,ఎక్కడ ఒక చిన్న విమర్శకు మేము తావు ఇవ్వలేదని,ఎంతో పకడ్బందీగా ఆ నియామక ప్రక్రియ పూర్తి చేశామని గుర్తు చేశారు.విద్యారంగం,వైద్య రంగంలో అనేక వేల మందికి ఉద్యోగాలు కల్పించాం,ఈరోజు యువతను, నిరుద్యోగులను,మహిళలను ఈ ప్రభుత్వం మోసం చేసిందని, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచారని,ఇప్పటికీ ఆ ఊసు ఎత్తలేదని విమర్శించారు.స్వర్గీయ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ ప్రవేశ పెట్టి అనేక మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపారని,ప్రస్తుతం అనేక మంది ఇంజనీరింగ్ చదువులు చదువుకుని ఫారిన్ లో సెటిల్ అయ్యారన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నాడు - నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేశారు,ప్రతి పేద విద్యార్థి గొప్పగా ఎదగాలని ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెడితే,దానిని అడ్డుకున్నారు.ప్రభుత్వం మారిన వెంటనే ఇంగ్లీష్ మీడియంను తీసేశారని ఆరోపించారు.పేదల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా 17 మెడికల్ కాలేజీలకు ఏకకాలంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనుమతులు తెచ్చారని,వాటిని ప్రవేటీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తూ కూటమి ప్రభుత్వం పేదలకు అన్యాయం చేస్తుందని విమర్శలు గుప్పించారు.డీఎస్సీ అక్రమాలపై నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని,డీఎస్సీ గోల్ మాల్ పై చంద్రబాబు సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డిపై సీబీఐ విచారణకు చంద్రబాబునాయుడు డిమాండ్ చేస్తే,వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా విచారణకు సిద్ధం అన్నారని,కానీ చంద్రబాబు మాత్రం సీబీఐ విచారణకు బయపడుతున్నారని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వంకు ప్రతిపక్షాలపై కేసులు పెట్టడంలో ఉన్న శ్రద్ధ ప్రజా పాలనపై లేదని,పోలీసులను అడ్డుపెట్టుకుని పాలించే స్థాయికి చంద్రబాబు దిగజారారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి,మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా,వైకాపా రాష్ట్ర కార్యదర్శి (జెడ్పిటిసి) ఉదయ్ కుమార్,మేధావుల ఫోరం స్టేట్ జాయింట్ సెక్రెటరీ వి.ఎస్ రెడ్డి,యువజన విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఎస్.కే.ఇర్ఫాన్,విద్యార్థి విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీ హేమంత్ కుమార్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి నాగార్జున నాయుడు,ఈశ్వర్ నాయక్,కోళ్లబైలు-1 ఇంచార్జ్ అనిల్ కుమార్ రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు,మాధవరెడ్డి,సాంబశివారెడ్డి,శారదా రెడ్డి,మంజుల,వినుతా భాయి ,ధనలక్ష్మి,అమ్మజాన్ నాగమణి పెద్దఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నాయి.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట సంక్షేమ వెలుగులు





**- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి**

**- అభివృద్ధి,సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్న సీఎం చంద్రబాబు**

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి హర్షం**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6,7,8 వార్డులలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరు కాగా,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,పరిశీలకు నెట్టెం వెంకటేష్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,టిడిపి పట్టణ అధ్యక్షుడు నాదెళ్ల అరుణ్ తేజ,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్ భావన బాబ్జి,రాటకొండ భారతి,నవీన్ చౌదరి,శ్రీరామ సహదేవ నాయుడు,బెల్లె రెడ్డి ప్రసాద్,బోనాసి జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా రెండేళ్ల సంక్షేమ పాలన కరపత్రాలు ప్రజలకు అందజేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు.ముఖ్యంగా ప్రజా రాజధాని అమరావతి,ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయడం జరుగుతుందన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిపోయిందని,సీఎం చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి మాట్లాడుతూ ఇంటింటికి సంక్షేమం తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు.సీఎం చంద్రబాబు పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,ఎన్టీఆర్ గృహకల్ప,స్త్రీ శక్తి,అన్న క్యాంటీన్లు వంటి పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు.అటు సీఎం చంద్రబాబు సారథ్యంలో ఏపీ,ఇటు ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నాయని ప్రశంసించారు.సంక్షేమ పాలనను దృష్టిలో ఉంచుకొని త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఏఐ,రోబోటిక్స్ బి.టెక్ కోర్సులకు మిట్స్‌లో అడ్మిషన్లు ప్రారంభం

**- ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి వెల్లడి**

మదనపల్లె (ప్రజా సీమ)

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో 2026--27 విద్యా సంవత్సరానికి బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్) కోర్సులకు ప్రవేశాలు ప్రారంభమైనట్లు యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ,రోబోటిక్స్, మెషిన్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్,ఆటోమేషన్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల సమ్మేళనంగా రూపొందించిన ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు రోబోటిక్స్,ఆటోమేషన్ పరిశ్రమలు,స్మార్ట్ తయారీ,స్వయం చాలక వాహనాలు,హెల్త్‌కేర్ టెక్నాలజీ,డేటా సైన్స్,సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్,పరిశోధన తదితర అభివృద్ధి చెందుతున్న రంగాల్లో విస్తృతమైన కెరీర్ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,రోబోటిక్స్,ప్రోగ్రామింగ్,డేటా అనలిటిక్స్,మెషిన్ లెర్నింగ్ వంటి అంశాల్లో సమగ్ర శిక్షణ అందించేందుకు అత్యాధునిక ప్రయోగశాలలు,పరిశోధనా సదుపాయాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు.పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన పాఠ్యప్రణాళిక ,ప్రాజెక్టులు,పరిశోధన,ఇంటర్న్‌షిప్‌లు,పరిశ్రమ భాగస్వామ్యాలు,ఉన్నత విద్య మరియు కెరీర్ మార్గదర్శకత్వం ద్వారా విద్యార్థులను భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేస్తామని వివరించారు.మెరిట్ ఆధారిత ఫీజు రాయితీలు కూడా అందుబాటులో ఉన్నాయని,ప్రతి సెమిస్టర్‌కు సాధారణ ఫీజు రూ.80 వేలు కాగా,విద్యార్థుల ప్రతిభ



ఆధారంగా ప్రత్యేక ఫీజు రాయితీలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కోర్సులో ప్రవేశానికి 10o2 ఇంటర్మీడియట్ పూర్తిచేసిన అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు అడ్మిషన్.మిట్స్.ఎసి.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని,మరిన్ని వివరాలకు 7330803555/7330852555 నంబర్లను సంప్రదించాలన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## నూతన డీఎస్పీ బుచ్చిరాజుని కలిసిన ది మదనపల్లె ప్రెస్ క్లబ్ ప్రతినిధులు

**- శాంతిభద్రతల పరిరక్షణకు సమన్వయంతో సాగుదామని పిలుపు**

మదనపల్లె (ప్రజా సీమ)

మదనపల్లె సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం.బుచ్చిరాజును శుక్రవారం వారి కార్యాలయం నందు ది మదనపల్లె ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నక్కింటి రవీంద్ర,కోశాధికారి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులునానబాల కుమార్,సంయుక్త కార్యదర్శులు లక్ష్మీపతి,విజయ్,కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు రెడ్డిహరిప్రసాద్ మరియు వెంకటేష్,రెడ్డిశేఖర్ నాయుడులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఇందులో భాగంగా డీఎస్పిని శాలువాతో సన్మానించి,పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మదనపల్లె సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు మీడియా సోదరులు తమ సహకారం అందించాలని కోరారు.తాము కూడ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యతనిస్తామని తెలిపారు.ముఖ్యంగా మహిళలు,విద్యార్థుల భద్రతతోపాటు సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.



## ప్రేమ్‌చంద్ జయంతిని ఘనంగా నిర్వహించిన బావికాడపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సాహిత్య స్ఫూర్తి నింపిన ఉపాధ్యాయులు

**విజేతలకు బహుమతుల ప్రదానం**

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

పుల్లంపేట మండల పరిధిలోని బావికాడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రముఖ హిందీ సాహితీవేత్త, నవలా రచయిత మున్షీ ప్రేమ్‌చంద్ 147వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రేమ్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఆధునిక హిందీ సాహిత్యంలో ప్రేమ్‌చంద్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచించిన "గోదాన్" నవల భారతీయ రైతుల జీవన విధానానికి అద్దం పట్టే గొప్ప సాహిత్య కృతిగా నిలిచిందని పేర్కొన్నారు.హిందీ ఉపాధ్యాయుడు సర్తాజ్ మాట్లాడుతూ, ప్రేమ్‌చంద్ తన రచనల ద్వారా సమాజంలో నెలకొన్న అనేక సాంఘిక దురాచారాలను ఎండగట్టి, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిరెడ్డి,




మోహన్ కృష్ణ, వేణుగోపాల్, మనోహర్, రవిచంద్ర, జయలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొని ప్రేమ్‌చంద్ సాహిత్య విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

## అమరలింగేశ్వర స్వామి సన్నిధిలో నవగ్రహ ప్రతిష్ఠ 41వ రోజు విశేష పూజలు

**పంచామృత అభిషేకాలు, హోమాలు ఘనంగా నిర్వహణ**

సిద్ధవటం( ప్రజా సీమ)

మండలంలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ మంగళగౌరి సమేత శ్రీ అమరలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతిష్ఠించిన నవగ్రహాల ప్రతిష్ఠకు 41 రోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నవగ్రహాలకు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమాలు వైభవంగా నిర్వహించగా, గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామి, అమ్మవార్లతో పాటు నవగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగాయి. ఈ కార్యక్రమంలో స్థానికులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు







## పూర్తయిన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ





**- జిల్లా రెవిన్యూ,డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికార ఏ.వెంకటేశు**

**- ఆగస్ట్ 30వరకు అభ్యంతరాలు క్లైములకు గడువు**

మదనపల్లె (ప్రజా సీమ)

ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) - 2026 కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లాలోని రాయచోటి,పీలేరు,తంబళ్లపల్లె,మదనపల్లె, పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాలను శుక్రవారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రచురించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎ.వేంకటేశు తెలిపారు.అలాగె జిల్లా కలెక్టట్లోని కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్ఓ అధ్యక్షతన నాన్ ఫోటో ఓటర్ల జాబితాల డిజిటల్ ప్రతిని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఇచ్చి ఎస్ఐఆర్ కార్యక్రమం అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ ఓ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో 12,32,439 మంది ఓటర్లలో 10,83,736 మంది వివరాలను డిజిటలైజ్ చేయడం జరిగిందని,మిగిలిన అర్హులైన ఓటర్లు కూడా తప్పనిసరిగా తమ పేర్లు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చూసుకోవాలని తెలిపారు.ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా,ఖచ్చితంగా ఉండేందుకు ప్రజల భాగస్వామ్యంతోపాటు రాజకీయ పార్టీల సహకారం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రజాసామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో రాజకీయ పార్టీ,ఎన్నికల యంత్రాంగం పరస్పర సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని తెలిపారు.ఆగస్టు 30,2026 వరకు క్లెయిమ్లు,అభ్యంతరాలు స్వీకరించబడతాయని,వాటిపై సెప్టెంబర్ 28, 2026లోపు విచారణ పూర్తిచేసి,అక్టోబర్ 3,2026న తుది ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని తెలిపారు.ముసాయిదా ఓటర్ల జాబితాలు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారుల వద్ద, ఓటర్ల నమోదు అధికారుల కార్యాలయాల్లో,సహాయ ఓటర్ల నమోదు అధికారులు/తహశీల్దార్ల కార్యాలయాల్లో ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. 1,48,703 పేర్లను ఆన్ కలెక్టబుల్గా గుర్తించి తొలగించనున్నారు.వీరి పేర్లు ముసాయిది జాబితాలో కనిపించవు.గడువు ముగిసే నాటికి మ్యాపింగ్ చేసుకోని 35,460 మంది ఓటర్లకు శుక్రవారం నుంచి నోటీసులు పంపిణీ చేయనున్నారు.ఎన్యూమరేషన్ ఫారాల్లో తల్లిదండ్రుల పేర్లు,చిరునామా,వయస్సు వ్యత్యాసం కలిగి వున్న 95425 మంది ఓటర్లకు కూడా నోటీసులు పంపనున్నారు.ఇలా 11 రకాల దోషాలకు సంబంధించి ఓటర్లు తగిన రుజువులను చూపాలి.అందుకోసం బీఎల్వోలు నాలుగోసారి ఇంటింటికి వెళ్లి రోజూ పత్రాలు స్వీకరిస్తారు.ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు కోసం ఫారం-6,పేరు తొలగింపు లేదా అభ్యంతరాల కోసం ఫారం-7, సవరణలు లేదా ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరొకదానికి పేరు మార్పు కోసం ఫారం-8 ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు.అయితే బల్క్ రూపంలో ఫారాలు ఇవ్వడం లేదా స్వీకరించడం ఉండదని స్పష్టం చేశారు.బూత్ లెవల్ అధికారులు నిర్ణీత గడువులో ప్రజల నుంచి క్లెయిమ్స్,అభ్యంతరాలు స్వీకరించి విచారణ పూర్తి చేస్తారని,రాజకీయ పార్టీలచే నియమితులైన బూత్ లెవల్ ఏజెంట్లు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బియస్పి జె.మోహన, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున యస్.రామకృష్ణా రెడ్డి,బిజెపి తరపున పి.భగవాన్ ,సిపియం పి.శ్రీనివాసులు, రాజంపేట పార్లమెంట్ టి.డి.పి ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,వైఎస్ఆర్సిపి పార్టీ తరపున యస్.నిస్సార్ అహమ్మద్,వి.ఎస్ రెడ్డి,జింకా వెంకటా చలపతి,ఆమ్ ఆద్మీ నుండి ప్రవీణ్ కే.మహంతి,కలెక్టరేట్ ఎన్నికల డిటి అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## టి. కమ్మపల్లి ఉన్నత పాఠశాలకు రూ.20 వేల విలువైన క్రీడా సామాగ్రి విరాళం

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

పుల్లంపేట మండలంలోని టి. కమ్మపల్లి ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన దాతలు పోలినేని సురేష్, నేలపాటి జగదీష్తో పాటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు శుక్రవారం సుమారు రూ.20 వేల విలువైన క్రీడా సామాగ్రిని ప్రధానోపాధ్యాయుడు శిబకతుల్లాకు అందజేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం శిబకతుల్లా మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో దాతలు అందించిన సహాయం అభినందనీయమన్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు వ్యక్తిగతంగా రూ.5 వేల సహాయం చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల నరసింహులు, గిరిధర్, ఆసిఫ్ భాష, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తరాంధ్రలో అల్లర్లు సృష్టించాలనే మహిళా పోలీస్ అధికారిపై దాడి

**మహిళ ఎస్సైపై దౌర్జన్యం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**జనసేన నాయకులు మాదాసు నరసింహ**

**వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావు**

చిట్వేలి ప్రజాసీమ



. పోలీస్ అధికారి ప్రవళికపై వైసీపీ గుండాలు అభ్యంతరకరంగా ప్రవర్తించడం, ఆమెను చుట్టుముట్టి దాడికి యత్నించడం వంటి ఘటనలు రాష్ట్రంలో అశాంతి సృష్టించాలనే ఉద్దేశంతో జరిగినట్లుగా కనిపిస్తున్నాయని మాదాసు నరసింహ ,అన్నారు ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, చట్టప్రకారం శిక్షించాలన్నారు పోలీస్ అధికారిణి ప్రవళిక , మీద వైసీపీ గుండాలు అభ్యంతరకర రీతిలో ప్రవర్తించడం, చుట్టుముట్టి దాడి చేయడం చూస్తుంటే వాళ్ళకి ఉత్తరాంధ్రలో అశాంతి కలిగించే లక్ష్యంతో వెళ్లారు అనిపిస్తోంది. బీసీల మీద కూటమి ప్రభుత్వానికి ప్రేమ లేదు, బాధ్యత లేదు అని నిన్న చిలకపలుకులు పలికిన జగన్, ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ అధికారిపై వైసీపీ రౌడీమూకలు దాడి చేసి, అసభ్యంగా ప్రవర్తిస్తే ఎందుకు స్పందించలేదు? బీసీలన్నా, ఎస్సీ, ఎస్టీలన్నా జగన్ , కు చిన్నచూపు. సొంత చెల్లెలు ఆపరేషన్ జరిగితే పరామర్శ చేయమని జగన్ గంజాయ్ బ్యాచ్ లకు, క్రిమినల్స్ కు, ప్రమాదాలు చేసి ప్రాణాలు తీసేసే వ్యక్తులను మాత్రం పరామర్శిస్తారని మాదాసు నరసింహ అన్నారు.


## సమాజ అభివృద్ధికి గురువుల సేవలు వెలకట్టలేనివి

### - ఆపస్ ఆధ్వర్యంలో ఘనంగా గురువందన్ కార్యక్రమం

మదనపల్లె (ప్రజా సీమ)

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) మదనపల్లి డివిజనల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గురువందన్ కార్యక్రమం పట్టణంలోని జీఆర్టీ పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా ఉపాధ్యక్షులు కే.భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రమణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాస మహర్షి జయంతి అయిన వ్యాస పౌర్ణమి రోజుని పురస్కరించుకుని గురువందనం కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని,అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తి గురువని,పూర్వకాలం నుండి గురువుకు మనదేశంలో ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.కొత్తకోట ఎంఈఓ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ వేదాలును నాలుగు విభజన చేసి,మహాభారతాన్ని రచించిన వేద వ్యాసుడు ఆది గురువు అని,వ్యాసభగవానుడు మన దేశానికి అమూల్యమైన విజ్ఞానాన్ని అందించారని,వారి జయంతి సందర్భంగా గురువందన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ఆర్ఎస్ఎస్ రెడ్డెప్ప మాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో గురువుల పాత్ర అద్వితీయమని,గురువులను గౌరవించుకోవడం భారతీయ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు.అనంతరం వివిధ మండలాల్లో పనిచేస్తున్న 25 మంది ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి విద్యా రంగానికి వారు చేసినసేవలను గుర్తించి మేమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ పెద్దలు భాను ప్రకాష్,ఆపస్ జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈశ్వరయ్య,కళ్యాణ్ చక్రవర్తి,వెంకటరమణ,గోపాల్ కృష్ణ నాయక్,హేమలత,భాగ్యలక్ష్మి,అరుణ తదితరులు పాల్గొన్నారు.




## జగ్గయ్యపేటలో ప్రభుత్వ భూములపై ఆరోపణలు.

### ఉన్నతాధికారులు స్పందించాలంటున్న స్థానికులు

జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా జులై 31 ప్రజా సీమ ప్రతినిధి

జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వానికి చెందిన విలువైన భూములపై అక్రమ ఆక్రమణలు జరుగుతు న్నాయనే ఆరోపణలు వినిపిస్తు న్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, సంబంధిత శాఖల అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

స్థానికుల కథనం ప్రకారం, పట్టణంలో ప్రభుత్వ భూములకు సంబంధించిన పలు అంశాలు వెలుగులోకి వస్తున్నా, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆస్తులు రక్షణ లేకుండా పోతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములపై ఉన్న రికార్డులను పరిశీలించి, ఎక్కడైనా అక్రమ ఆక్రమణలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే, రెవెన్యూ, మున్సిపల్ మరియు ఇతర సంబంధిత శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు.అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల అధికారిక స్పందన ఇంకా వెలువడలేదు. అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితిని



ప్రజలకు తెలియజేయాలని స్థానికులు కోరుతున్నారు

## మిర్చి రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ గడువును ఆగస్టు చివరి వరకు పొడిగించాలి

### తన్నీరు నాగేశ్వరరావు

విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా జూలై 31 ప్రజా సీమ ప్రతినిధి:

మిర్చి, మినుము, పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎం క్రాప్ ఇన్సూరెన్స్) నమోదు గడువును ఆగస్టు నెలాఖరు వరకు పొడిగించాలని కోరారు.విజయవాడలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా గారిని ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ గారు, నందిగామ మాజీ శాసనస భ్యులు మొండితోక జగన్మోహన్‌రావు గార్లతో కలిసి వినతిపత్రాన్ని అందజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో మిర్చి, మినుము పత్తి సాగు చేసే రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న క్రాప్ ఇన్సూరెన్స్ నమోదు గడువు తక్కువగా ఉండటంతో అనేక మంది రైతులు పథకంలో చేరలేకపో తున్నారని పేర్కొన్నారు.రైతులందరికీ పంటల బీమా ప్రయోజనాలు అందేలా పీఎం ఫసల్ బీమా యోజన నమోదు గడువును ఆగస్టు నెలాఖరు వరకు పొడిగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు భైరబోయిన బాబు తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యం,విద్య,పర్యావరణ పరిరక్షణపై అవగాహన

### - ఆదిత్య కళాశాల ఆధ్వర్యంలో వాక్‌థాన్ కార్యక్రమం

మదనపల్లె (ప్రజా సీమ)

ఆరోగ్యం,విద్య మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్,మదనపల్లె జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో స్వాస్థ్య హాస్పిటల్,మదనపల్లె సహకారంతో శుక్రవారం ఘనంగా వాక్‌థాన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు,ముఖ్య అతిథులుగా పాల్గొని వాక్‌థాన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడంతోపాటు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని,పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని వారు తెలిపారు.వాక్‌థాన్ స్వాస్థ్య హాస్పిటల్ నుండి ప్రారంభమై సొసైటీ కాలనీ,ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా బి.టి.కళాశాల మైదానం వరకు కొనసాగింది.విద్యార్థులు ఆరోగ్యం,విద్య మరియు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి,డాక్టర్ కోట వెంకటేశ్వర్లు,డా.గంగాధర్ రెడ్డి,డా.ప్రదీప్,జి.శశిరేఖ ,అనిత,పెద్ద సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్వాస్థ్య హాస్పిటల్ యాజమాన్యానికి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.







## పిఠాపురం రైతాంగానికి తీపి కబురు:

### సాగునీటి విడుదలపై మంత్రి నిమ్మల, మాజీ ఎమ్మెల్యే దొరబాబు క్షేత్రస్థాయి పరిశీలన

పిఠాపురం,(ప్రజా సీమ ):

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, నియోజకవర్గ పరిధిలోని పంట పొలాలకు సుమారు 1000 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేసేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.ఈ నేపథ్యంలో, శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పిఠాపురం మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు కలిసి ఉమ్మడిగా పర్యటించారు. పిఠాపురం బ్రాంచ్ కెనాల్ (ఫ్రదీజ) పరిధిలోని ఇరిగేషన్ కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నీటి మట్టాలను, నీటి సరఫరా తీరును వారు అడిగి తెలుసుకున్నారు.

**అధికారులకు డిప్యూటీ సీఎం కీలక సూచనలు:**

పిఠాపురం పరిధిలోని ఆయకట్టు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో సాగునీరు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ మరియు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సూపర్ ఎల్ నినో పరిస్థితుల వల్ల నీటి ఎద్దడి ఏర్పడకుండా ఆయకట్టు చివరి భూములకు సైతం నీరు చేరేలా నిరంతరాయంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

**ప్రజల పక్షానే పవన్ కళ్యాణ్ - మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు:**



ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాట్లాడుతూ.. “పిఠాపురం నియోజకవర్గానికి ఏ చిన్న సమస్య వచ్చినా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి అండగా ఉంటారు” అని కొనియాడారు. రైతుల కష్టాలను గుర్తించి అడిగిన వెంటనే 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయించినందుకు గాను నియోజకవర్గ రైతాంగం తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక జనసేన, కూటమి నాయకులు, ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చీకట్లకు చెక్.. గొల్లప్రోలులో కొత్త వీధిదీపాలు





### ప్రజల విజ్ఞప్తికి వెంటనే --స్పందించిన కమిషనర్ దివిజా సంపతి

క్రాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు, పట్టణం నుంచి పిఠాపురం వెళ్లే ప్రధాన రహదారిలో ఎస్ఎస్‌పీఎల్ బాయ్స్ హైస్కూల్ సమీపంలోని స్పీడ్ బ్రేకర్ల వద్ద వీధి దీపాలు లేక రాత్రివేళ తీవ్ర చీకటి నెలకొని, ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు మున్సిపల్ కమిషనర్ శ్రీమతి దివిజా సంపతికి ఫిర్యాదు చేశారు. చీకటి కారణంగా అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఉందని కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై వెంటనే స్పందించిన కమిషనర్ సంబంధిత ప్రాంతంలో వీధి దీపాల ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. అయితే అక్కడ విద్యుత్ మీటర్ లేకపోవడంతో లైట్లు ఏర్పాటు చేయడం సాధ్యం కాదని సిబ్బంది తెలియజేయగా, కొత్త విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో మీటర్ ఏర్పాటు పూర్తి చేసి అనంతరం వీధి దీపాలను అమర్చించారు.లాగే సూరంపేట పర్యటన సందర్భంగా రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి వద్ద కూడా చీకటి సమస్య ఉందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురావడంతో అక్కడ కూడా వెంటనే కొత్త వీధి దీపాన్ని ఏర్పాటు చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ ఎం.డి. ఆలీషా, ఆర్ఐ వై.వి. మోహన్‌రంగా, స్వచ్ఛ గొల్లప్రోలు సభ్యులు కొసిరెడ్డి రాజా, పడాల బాలరాజు, వీధి దీపాల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసీమ

# నేతన్న నేస్తంపై సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాన్ని నమ్మొద్దు

-ప్రభుత్వం నుంచి సచివాలయాలకు ఇంకా మార్గదర్శకాలు రాలేదు: సూరిశెట్టి జయకృష్ణ

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న 'నేతన్న నేస్తం' పథకానికి సంబంధించి సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సమాచారం వాస్తవం కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి సూరిశెట్టి జయకృష్ణ స్పష్టం చేశారు.ప్రభుత్వం జీవో నెం.187 విడుదల చేసినప్పటికీ, జూలై 31నే సచివాలయ ఉద్యోగులు అర్హుల జాబితాను పరిశీలించే చివరి తేదీ అంటూ జరుగుతున్న ప్రచారం అవాస్తవమని తెలిపారు. ఇప్పటివరకు ఈ విషయంపై ప్రభుత్వం నుంచి గ్రామ, వార్డు సచివాలయాలకు ఎలాంటి అధికారిక ఆదేశాలు లేదా మార్గదర్శకాలు అందలేదని పేర్కొన్నారు.ఈ అంశంపై కాకినాడ జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకుడు (ఏడీ) సూరిబాబును కలిసి వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. ఉచిత విద్యుత్ పొందుతున్న లబ్ధిదారుల జాబితా ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా 51,952 మంది నేతన్న నేస్తం పథకానికి అర్హులుగా గుర్తించినట్లు ఏడీ వెల్లడించారని చెప్పారు.అయితే మగ్గాలపై ఆధారపడి జీవిస్తున్న మరెందరో చేనేత కళాకారులు ఈ జాబితాలో లేరని, కాకినాడ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అర్హులైన



చేనేత కార్మికులను గుర్తించి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మకు అధికారుల ద్వారా నివేదిక పంపినట్లు తెలిపారు.ప్రభుత్వం పూర్తి స్థాయిలో పరిశీలన నిర్వహించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి చేనేత కళాకారుడికి 'నేతన్న నేస్తం' పథకం ద్వారా రూ.25 వేల ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటారని సూరిశెట్టి జయకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.

# టి. కమ్మపల్లి ఉన్నత పాఠశాలకు రూ.20 వేల విలువైన క్రీడా సామాగ్రి విరాళం

పుల్లంపేట,(ప్రజా సీమ)

పుల్లంపేట మండలంలోని టి. కమ్మపల్లి ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన దాతలు పోలినేని సురేష్, నేలపాటి జగదీష్తో పాటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు శుక్రవారం సుమారు రూ.20 వేల విలువైన క్రీడా సామాగ్రిని ప్రధానోపాధ్యాయుడు శిబకతుల్లాకు అందజేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం శిబకతుల్లా మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో దాతలు అందించిన సహాయం అభినందనీయమన్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు వ్యక్తిగతంగా రూ.5 వేల సహాయం చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల నరసింహులు, గిరిధర్, ఆసిఫ్ భాష, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- పిఠాపురం జర్నలిస్టుల వినతి

పిఠాపురం పాడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు

కాకినాడ జిల్లా(ప్రజా సీమ)

పిఠాపురం జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా పిఠాపురం పాడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను కలిసి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపిడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీబీజేఏ) సంయుక్త ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నప్పటికీ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. మీడియా కమిషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రతకు సంబంధించిన అంశాలపై సమగ్ర విధానాన్ని అమలు చేయాలి. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. అక్రిడేషన్ కార్డుల జారీని సరళీకృతం చేయాలి. ప్రతి జిల్లాలో జర్నలిస్టుల భవనాల నిర్మాణానికి స్థలాలు



కేటాయించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. జర్నలిస్టులకు రాయితీపై నివాస స్థలాలు, గృహ నిర్మాణ సౌకర్యాలు కల్పించాలి. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి. జర్నలిస్టుల పిల్లలకు విద్యా పరంగా ప్రత్యేక రాయితీలు, స్కాలర్షిప్లు అందించాలి. పాత్రికేయుల సంక్షేమ నిధిని మరింత బలోపేతం చేసి ఆర్థిక సహాయాన్ని పెంచాలి. జర్నలిస్టుల వృద్ధాప్య పెన్షన్, ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.

# పడకెక్కిన నాగుపాము

భయబ్రాంతులకు గురైన గ్రామ ప్రజలు

చల్లగా పడక దిగిన పాము ఊపిరి పీల్చుకున్న పడక మీద ఉన్న సుధాకర్

చిట్వేలి ప్రజాసీమ

పాము పడక ఎక్కిందంటే కచ్చితంగా కాటుకు గురి అవుతాదనేది ఆ మనిషిలో ఆందోళన ఉంటుంది కానీ పాము పక్కలో ఉన్న ఏమీ ఎరగనట్టు అలాగే పడుకుని మనసులో నామస్మరణ చేస్తూ అదే పడకపై పాము పక్కలో ఉంటే చెయ్యి పెట్టుకుని పడుకోవాల్సి వచ్చిన పరిస్థితి అతనికి ఎదురైంది. అది ఎక్కడ అనుకుంటున్నారా తిరుపతి జిల్లా చిట్వేలి, మండలం బోయపల్లి, హరిజనవాడలో నివాసముంటున్న సుధాకర్, ఇంటి వద్ద ఆరుబయట జరిగిన సంఘటన. శుక్రవారం, కూలి పనికి పోయి కాసేపు విశ్రాంతి తీసుకుంటామని ఇంటి ముందు పక్క ఉన్న ఖాళీ ప్రదేశంలో మంచంపై కులుకు వేశాడు. కాసేపుట్లో పక్కలో నాగుపాము చేరింది. ఏమి చేయని ఆ నాగుపామును చూస్తూ కనులు తెరవకుండా ఊపిరి దిగపెట్టి మంచంపై సుధాకర్, ఉన్న తీరును చూసిన ఆ గ్రామ ప్రజలంతా ఆందోళన చెందారు. పాము కాటుకు ఎక్కడ గురి అవుతాడు అన్న ఆందోళన అందరి గుండెల్లో మొదలైంది. కాసేపు ఆ పాము పక్కలో పడుగ ఎత్తి అలాగే ఉన్నది. మంచం పై ఉన్న వ్యక్తి పాము పక్కలో ఉన్న మంచం పై ఉన్న వ్యక్తి ఉలిక్కి పడకుండా అలాగే పడుకుండేసాడు. కాసేపటికి మంచం దిగిన పామును చూసిన అతను ఊపిరి పీల్చుకొని హమ్మయ్య బతికాము కదరా దేవుడా అనుకుని మంచం దిగాడు. ఆరు బయట పడుకునే ఎవరైనా జాగ్రత్తగా పడుకోవాలని ఈ ఘటన జరిగిన అతను వెల్లడించారు. ఈ ఘటన చూసిన ఆ గ్రామ ప్రజలంతా హమ్మయ్య ఇంత జరిగిన ప్రాణహాని జరగలేదని అందరూ గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



# అట్టహాసంగా ఏఎస్ఐ మస్తానయ్య పదవీ విరమనోత్సవం

- ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లె (ప్రజా సీమ)

: లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ (1155)గా విధులు నిర్వహిస్తూ 33 ఏళ్ల సుదీర్ఘ సేవల అనంతరం పదవీ విరమణ పొందిన సి.మస్తానయ్యకు జిల్లా పోలీసు శాఖ శుక్రవారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికింది.మదనపల్లెలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ముఖ్య అతిథిగా హాజరై,మస్తానయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన పోలీసు వృత్తిలో ఇన్నేళ్లపాటు అంకితభావంతో,క్రమశిక్షణ తో ప్రజలకు విశేష సేవలందించడం అభినందనీయమన్నారు.ఆయన తదుపరి జీవితం ఆయురారోగ్యాలతో,సంతోషంగా సాగాలని ఆకాంక్షిస్తూ,పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ సత్వరమే అందేలా చూస్తామని భరోసానిచ్చారు.తనను ఆత్మీయంగా సత్కరించిన ఎస్పీకి ఏఎస్ఐ మస్తానయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి,ఏఆర్ డీఎస్పీ డి.ఏడుకొండల రెడ్డి,ఆర్ఐ రవికుమార్,ఇతర అధికారులు,సిబ్బంది ఏఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కమిషనర్ కలిసిన ఏపీ యన్జిఓస్

ప్రొద్దుటూరు జూలై 31 ప్రజా సీమ:

ప్రొద్దుటూరు తాలూకా ఏపీ యన్జిఓస్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు జె ఏ సి చైర్మన్ జె.రామ సుబ్బయ్య యాదవ్ ఆధ్యర్యంలో కొత్తగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ విశ్వనాథ్ ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ విశ్వనాథ్ మాట్లాడుతూ యన్జిఓస్ అంటే తనకు అభిమానం ఉందని అలాగే సంఘం నేపద్యం నుండి వచ్చిన వాడిని అని ఏపీ యన్ జి జి జి ఓ స్ లో నేను ఒక మెంబర్ అని కొనియాడారు. అధ్యక్షులు మాట్లాడుతూ కమిషనర్ కి సంఘం నుండి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. మరియు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు కమిషనర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇ. ప్రమీల, ఉమెన్ వింగ్ చైర్మన్ అరుణాదేవి వైస్ ప్రెసిడెంట్ నాగార్జున, వరప్రసాద్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ప్రభంజన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సుజాత, సచివాలయ ఉద్యోగుల ప్రెసిడెంట్ పేరయ్య, సెక్రటరీ ఓంకార్ , ఉమెన్ వింగ్ మెంబర్ రాజ్యలక్ష్మి,మహేశ్వరయ్య, సుధాకర్ మరియు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# పిఠాపురంలో ఉపాధి హామీ శ్రామికులతో మంత్రి నిమ్మల ఆత్మీయ భేటీ

కాకినాడ జిల్లా(ప్రజా సీమ )

పిఠాపురం లోని కందరాడ కరెంట్ సబ్స్టేషన్–రాజీవ్ కాలనీ రోడ్డులో శుక్రవారం ఉదయం వాకింగ్కు వచ్చిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఉపాధి హామీ పథకం శ్రామికులు తో ఆత్మీయంగా ముచ్చటించారు.శ్రామికులను పలకరించిన మంత్రి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై వారితో చర్చించారు. శ్రామికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, వారి జీవనోపాధి మెరుగుదలకు అవసరమైన చర్యలను నిరంతరం చేపడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.



# ఘనంగా అమర రాజా మోడల్ యునైటెడ్ నేషన్స్ ఎడిషన్--2 నిర్వహణ






తిరుపతి జూలై 31 ప్రజా సీమ:

చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం దిగువమాఘంలోని అమరరాజా విద్యాలయంలో అమరరాజా మోడల్ యునైటెడ్ నేషన్స్ ఎడిషన్--2 కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అమరరాజా గ్రూప్ హెడ్--హెచ్ఆర్ షేర్డ్ సర్వీసెస్ కె. నళినీ కుమార్, రాజన్న ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ ఆర్. సతీష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలకు చెందిన 11 సీబీఎస్ఈ పాఠశాలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన వివిధ కమిటీ సమావేశాల్లో విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా వ్యవహరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమకాలీన సమస్యలపై చర్చలు, వాదోపవాదాలు నిర్వహించి, తీర్మానాలను రూపొందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, మోడల్ యునైటెడ్ నేషన్స్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, విమర్శనాత్మక ఆలోచనా విధానం, దౌత్య నైపుణ్యాలు, బృంద సహకార భావన, సమర్థవంతమైన సంభాషణా నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రపంచ దృక్పథాన్ని విస్తృతం చేయడంతో పాటు అంతర్జాతీయ సంబంధాలు, రాజకీయ శాస్త్రం, మానవ హక్కులు, న్యాయశాస్త్రం, సివిల్ సర్వీసెస్ వంటి రంగాల్లో రాణించేందుకు బలమైన పునాదిని వేస్తాయని పేర్కొన్నారు. అమరరాజా విద్యాలయం ప్రిన్సిపాల్ ఎన్. జయశ్రీ మాట్లాడుతూ, విద్యార్థులను ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో వరుసగా రెండో ఏడాది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రపంచ పౌరసత్వ భావనను పెంపొందించే ఇటువంటి వినూత్న కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఈ అనుభవం తమలో బహిరంగ ప్రసంగ నైపుణ్యం, సమస్యల పరిష్కార సామర్థ్యం, అంతర్జాతీయ అంశాలపై అవగాహనను మరింత పెంపొందించిందని ఆనందం వ్యక్తం చేశారు.

# దేవునితో సమానం

## మండల విద్యాశాఖ అధికారి నారాయణరావు

**రాజంపేట (ప్రజా సీమ):**

పిల్లలు దేవునితో సమానం అనీ విద్యాశాఖ అధికారి నారాయణరావు అన్నారు. రాజంపేట మండలం గుండ్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో వారిని మందలించినా,వారితో మళ్ళీ ఆప్యాయంగా కలిసిపోయి తమ గురుతర బాధ్యతను నిర్వహిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు రిటైర్డ్ అయినా వారు బాల బాలికలతో అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. మరో మండల విద్యా శాఖ అధికారి సుబ్బరాయుడు మాట్లాడుతూ గతంలో ఉన్నట్లు ఇప్పుడు ఉపాధ్యాయ వృత్తి అంత సులువుగా లేదని,యాప్ ల మూలంగా ఒత్తిడి అధిక మైనదని,రిటైర్డ్ అయిన వారు ఈ విషయంలో హ్యాపీ అన్నారు. అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు దార్ల కృష్ణా ఆచారి, బయాలజీ ఉపాధ్యురాలు జంగం శెట్టి నాగలక్ష్మి పదవీ విరమణ చేయగా వారిని సహచర ఉపాధ్యాయులు,బంధుమిత్రులు శాలువా, పూలమాలలు వేసి సత్కరించారు. ముఖ్య అతిథులుగా రాజంపేట మండల విద్యాశాఖ అధికారులు నారాయణరావు, సుబ్బరాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నందలూరు,తాళ్ళపాక,నాగిరెడ్డిపల్లె,మందపల్లి ప్రధానోపాధ్యులు శ్రీనివాసులు,శివరామ ప్రసాద్,బబిత గుండ్లూరు ప్రధానోపాధ్యాయిరాలు సుచరిత,రమణ మూర్తి ఉపాధ్యా యులు హరినాథ్,సంజీవ ప్రసాద్, పద్మావతి, సుహాసిని,విజయ కుమారి,సి.వి.ఎస్.మూర్తి,సి.ఆర్.పి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఇంటి సమస్యను తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట మున్సిపాలిటీలోని హైదర్ నగర్ మరియు ఈడిగ పాలెం నందు శుక్రవారం డోర్ టు డోర్ ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి వారికి టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న పథకాల గురించి వివరించి వారికి ఏవైనా అందవలసి ఉంటే వాటి వివరాలు తెలిపి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం నాయుడు, డాక్టర్ నవీన్ కుమార్ నాయుడు, యూనిట్ ఇన్చార్జ్ వెంకటేశ్వర్ నాయుడు, సంజీవరావు రెడ్డయ్య నాయుడు, గుగ్గిళ్ళ చంద్రమౌళి, వంశీ, మునిశేఖర్, భరత్ తదితరులు పాల్గొనడం జరిగినది.



# ముర్రుపాల ప్రయోజనాలపై ప్రతి తల్లికి అవగాహన కల్పించాలి:

## డా. శ్రీగిరీష

**పీలేరు (ప్రజా సీమ) :**

శిశువు సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఎదగాలంటే ప్రసవం జరిగిన అరగంటలోపే తల్లి ముర్రుపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా శిశువుకు పట్టించాలని పీహెచ్‌సీ తలుపుల ప్రధాన వైద్యాధికారి డా. శ్రీగిరీష తెలిపారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గర్భిణి, బాలింతకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్షేత్రస్థాయి అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు ఆయన సూచించారు. తల్లి పాలు శిశువుకు లభించే స్వచ్ఛమైన, సంపూర్ణ పోషకాహారమని, జననం నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని చెప్పారు. ముర్రుపాలు శిశువు రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని, తల్లి-బిడ్డ మధ్య అనుబంధాన్ని బలోపేతం చేస్తాయని వివరించారు. శిశువుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ కుసుమ, సునీత, ఏఎన్ఎం ప్రమీల, ఇతర వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**పీలేరులో ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన..**

**3 సెంట్ల ఇంటి స్థలం, మీడియా కమిషన్, అటాక్స్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్..**

**ఆర్డీఓ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు..**

**పీలేరు (ప్రజా సీమ) :**

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పీలేరులో జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పఠాన్ జాకీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీలేరు ప్రాంతానికి చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి, అనంతరం ఆర్డీఓ విజయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పఠాన్ జాకీర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు నాలుగో స్థంభంగా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సంక్షేమం, భద్రత విషయంలో తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి అర్హత కలిగిన జర్నలిస్టుకు 3 సెంట్ల ఇంటి స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టుల అటాక్స్ కమిటీని ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం స్వయం ప్రతిపత్తి కలిగిన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల భద్రతకు చట్టపరమైన రక్షణ కల్పించి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ విజయలక్ష్మికి అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సానుకూల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్లెల జాకీర్, కార్యదర్శి చంద్రశేఖర్ రాజు, సీనియర్ జర్నలిస్టులు సుబ్రమణ్యం, నంద్యాల నాగరాజు, జిల్లా నాయకులు రవి కిషోర్, విజయ్ కుమార్, నారాయణ, ఖాదర్ భాష, రామాంజులు, తులసి కుమార్, గోపి, శ్రీనాథ్, ప్రభాకర్, భరత్, బాబ్జాన్, హాఫీజుల్లా తదితరులు పాల్గొని జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.




# కలకడ మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం

**ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు -- ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి**

**ఎంపీడీవో భాను ప్రసాద్..**

**కలకడ (ప్రజా సీమ) :**

కలకడ మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు మెరుగైన సేవల అందజేత తదితర అంశాలపై శుక్రవారం కలకడ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీవో కార్యాలయం)లో మండల స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కలకడ మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ)శ్రీదేవి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) భానుప్రసాద్, మండల తహసీల్దార్ మహేశ్వరి బాయి, సింగిల్ విండో చైర్మన్ మదిపట్ల వెంకటరమణ నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. సమావేశంలో మండల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, గ్రామపంచాయతీల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, ఉపాధి హామీ పనులు, వ్యవసాయానికి సంబంధించిన అంశాలు, రెవెన్యూ సేవలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలపై విస్తృతంగా చర్చించారు. ఎంపీడీవో భానుప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు .గ్రామస్థాయిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. తహసీల్దార్ మహేశ్వరి బాయి మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అవసరమైన ధ్రువపత్రాలు, భూ సంబంధిత సేవల కోసం కార్యాలయాలను వినియోగించుకోవాలని సూచించారు. సింగిల్ విండో చైర్మన్ మదిపట్ల వెంకటరమణ నాయుడు మాట్లాడుతు రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు తమ గ్రామాల్లో ఉన్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మండల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.



# పింఛన్ నిధులు విడుదల

## కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్

**ప్రొద్దుటూరు జూలై 31 ప్రజా సీమ:**

ఎన్టీఆర్ భరోసా భద్రత పింఛన్ నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఆగస్టు నెలకు సంబంధించి ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో 14134 మంది లబ్దిదారులకు గాను 6 కోట్ల 70 లక్షల ఆరు వేలు విడుదల చేసినట్లు కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయం సిబ్బందికి టెలీకాన్ఫెరెన్స్ ఆదేశాలు జారీ చేస్తూ సిబ్బంది లబ్దిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ నగదు ఇవ్వాలని, వారితో గౌరవంగా మాట్లాడాలని, లబ్దిదారుల నుండి ఎటువంటి లబ్ది ఆశించకుండా పింఛన్ పంపిణి చెయ్యలని సూచించారు. తాను కూడా ప్రతీ వార్డులో తిరుగుతూ పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తానని కమీషనర్ అన్నారు.



# శాంతకుమారి వీధిలో ఇంటింటికీ తెలుగుదేశం

**ప్రొద్దుటూరు జూలై 31 ప్రజా సీమ :**

శాసన సభ్యులు నంద్యాల వరద రాజుల రెడ్డి, టీడీపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకు 25 వ వార్డులోని శాంత కుమారి వీధిలో శుక్రవారం ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వార్డు ఇన్చార్జి నూరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ రెండేళ్ళ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమము, పరిశ్రమల స్థాపన, నిరుద్యోగ నిర్మూలన విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇస్మాయిల్, హర్ష, నాగరాజు, ఆబిద్, మగబుల్, మహమూద్, చోటు, బహదూర్ తదితరులు పాల్గొన్నారు.



# చివరి క్షణంలోనూ సేవే ధ్యేయంగా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

**ప్రొద్దుటూరు జూలై 31 ప్రజా సీమ :**

స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, అశోక్ కుమార్, సతీష్ , రసూల్ పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు. చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు 82972 53484, 9182244150.



# నేడు పీఎం,సీఎం చేత భోగాపురం విమానాశ్రయం ప్రారంభం

## - తరలివెళ్లిన మదనపల్లె తెలుగుదేశం నేతలు

**మదనపల్లె (ప్రజా సీమ)**

: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరుమీద విజయనగరంలో నిర్మించిన ప్రతిష్టాత్మక భోగాపురం (ఏఎస్ఆర్) అంతర్జాతీయ విమానాశ్రయం నేడు అనగా శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా అట్టహాసంగా ప్రారంభం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి మదనపల్లి టిడిపి ముఖ్యనేతలు పయనమయ్యారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ మండెం ప్రభాకర్,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేవరింటి శ్రీనివాసులు తదితరులు శుక్రవారం బెంగళూరు విమానాశ్రయం నుంచి భోగాపురం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma